ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 06-11-2025 సంపుటి : 1 సంచిక :140 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా గజాలా ఘన విజయం




వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా భారత సంతతి మహిళ గజాలా హష్మి గెలుపు

హైదరాబాద్‌లోని మలక్‌పేటలో జన్మించిన గజాలా హష్మి

అమెరికా రాజకీయాల్లో భారత సంతతికి చెందిన, అందులోనూ హైదరాబాద్ మూలాలున్న మరో మహిళ సత్తా చాటారు. డెమొక్రాట్ పార్టీకి చెందిన గజాలా హష్మి వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్నికల్లో మిగతా 2లో

## 6.2 తీవ్రతతో భూకంపం.. సునామీ ముప్పు?




ఇండోనేషియాలోని సులవేసి ద్వీపంలో శక్తివంతమైన భూకంపం సంభవించింది

స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

జకార్తా: ఇండోనేషియాలోని సులవేసి ద్వీపంలో శక్తివంతమైన భూకంపం సంభవించింది. స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దేశ జియోఫిజికల్ ఏజెన్సీ తెలిపిన మిగతా 2లో

## ఘోర రైలు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం యోగీ

మీర్జాపూర్ జిల్లాలోని చునార్ రైల్వే స్టేషన్‌లో ఈ రోజు ఘోర రైలు ప్రమాదు చోటు చేసుకుంది.



మీర్జాపూర్ జిల్లాలోని చునార్ రైల్వే స్టేషన్‌లో ఈ రోజు ఘోర రైలు ప్రమాదు చోటు చేసుకుంది. కార్తిక పౌర్ణమి సందర్భంగా రైల్వే స్టేషన్ కు పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రయాణికులు, మిగతా 2లో

## ఫొటోల కోసం బురద లేని పొలంలో మట్టి అంటకుండా జగన్ పర్యటించారు



- జగన్‌ది రైతు పరామర్శ కాదని, దండయాత్ర అని విమర్శ
- రైతులు ఓట్లు వేయలేదనే అక్కసుతోనే జగన్ పర్యటించారన్న వెంకన్న
- వందల కార్లు, పెయిడ్ ఆర్టిస్టులతో పరామర్శకు వెళ్లారని ఎద్దేవా

వైసీపీ అధినేత జగన్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జరిపిన పర్యటనపై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అది రైతులను పరామర్శించేందుకు చేసిన యాత్ర కాదని, ఎన్నికల్లో ఓడించారన్న అక్కసుతో వారిపైకి చేసిన దండయాత్ర అని ఆయన ఘాటుగా విమర్శించారు. రైతులపై ప్రేమ ఉంటే కట్ట మీద పొలాలున్న ప్రాంతంలో పర్యటించాలని సవాల్ విసిరారు.విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వందల కార్లు, బైక్‌లు, పెయిడ్ ఆర్టిస్టులతో మందీ మార్బలంతో మిగతా 2లో

## నాకు మహిళలంటే గౌరవం... అందుకే

# మ్యాచ్ కు వెళ్లాను

### అప్పుడప్పుడు ఏపీకి వచ్చే జగన్ తమను విమర్శిస్తున్నారు

### విజయవాడలో 'వసంతం-2025' చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్

### 'కొత్తూరు వసంత వర్ణ' నూతన బ్రాండ్ ఆవిష్కరణ

సహజసిద్ధ రంగులతో తయారైన కొత్త బ్రాండ్

తుపాను సమయంలో సీఎం నుంచి గ్రామ కార్యదర్శి వరకు ప్రజలతోనే ఉన్నామని స్పష్టీకరణ

దేశభక్తి, మహిళల పట్ల గౌరవంతోనే మ్యాచ్‌కు హాజరయ్యానని ఉద్ఘాటన

సొంత తల్లిని, చెల్లిని తరిమేసిన జగన్‌కు మహిళా శక్తి గురించి ఏం తెలుసని విమర్శ

వైసీపీ అధినేత జగన్ ఇవాళ కృష్ణా జిల్లాలో మొంథా తుపాను ప్రభావితా ప్రాంతాల్లో పర్యటించి రైతులను పరామర్శించారు

ఈ సందర్భంగా ఆయన ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లపై విమర్శలు గుప్పించారు.

తుపాను కారణంగా రైతులు అల్లాడుతుంటే, చంద్రబాబు లండన్ వెళ్లాడని, లోకేశ్ క్రికెట్ మ్యాచ్ చూసేందుకు ముంబై వెళ్లాడని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ ఘాటుగా స్పందించారు

అప్పుడప్పుడు రాష్ట్రానికి వచ్చే జగన్ తమను విమర్శించడం ఏంటని ప్రశ్నించారు.

"అప్పుడప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే జగన్ గారు.. ఎప్పుడూ జనం మధ్య ఉండే మా వైపు ఒక వేలెత్తి చూపిస్తున్నారు.

మీ వైపు నాలుగు వేళ్లు చూపుతున్నాయని మర్చిపోతున్నారు.

తుపాను హెచ్చరిక వచ్చినప్పటి నుంచీ సాధారణ పరిస్థితి నెలకొనే దాకా ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు.. చీఫ్ సెక్రటరీ నుంచి విలేజ్ సెక్రటరీ వరకు అంతా ప్రజల చెంతే ఉన్నాం... ప్రజల్ని ఆదుకున్నాం.



"అప్పుడప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే జగన్ గారు.. ఎప్పుడూ జనం మధ్య ఉండే మా వైపు ఒక వేలెత్తి చూపిస్తున్నారు. కానీ, మీ వైపు నాలుగు వేళ్లు చూపుతున్నాయని మర్చిపోతున్నారు.

వైసీపీ అధినేత జగన్ ఇవాళ కృష్ణా జిల్లాలో మొంథా తుపాను ప్రభావితా ప్రాంతాల్లో పర్యటించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లపై విమర్శలు గుప్పించారు. తుపాను కారణంగా రైతులు అల్లాడుతుంటే, చంద్రబాబు లండన్ వెళ్లాడని, మిగతా 2లో

## చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా తొక్కిసలాట ఘటనలు జరుగుతూనే ఉంటాయి



- ఏపీలో కూటమి ప్రభుత్వానికి బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని వైసీపీ నాయకుడు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు.
- ముఖ్యంగా చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా కాశీబుగ్గ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయని విమర్శించారు.
- కాశీబుగ్గ వేంకటేశ్వస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మృతి చెందితే ఆలయం ప్రైవేట్ ఆలయమని పేర్కొనడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు.

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వానికి బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని వైసీపీ నాయకుడు, మిగతా 2లో

## తుపాను బాధిత రైతులందరికీ

# పంట బీమా వర్తింపజేయాలి

### కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులందరికీ తక్షణమే పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని వైసీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు.

ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఈ పథకం ద్వారానే ఉపశమనం లభిస్తుందని ఆయన అన్నారు.



టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, మిగతా 2లో

## టీవీకే పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్



తమిళగ వెట్రి కళగం పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి గా ఆ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పేరును ప్రకటించారు.

తమిళనాడు రాజధాని చెన్నై లోని పార్టీ కార్యాలయంలో జరిగిన 'టీవీకే స్పెషల్ జనరల్ కౌన్సిల్ మీటింగ్ లో ఈ నిర్ణయం తీసుకున్నారు.

తమిళగ వెట్రి కళగం పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి గా ఆ పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పేరును ప్రకటించారు. మిగతా 2లో

## ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల

# ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

### కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం

రైతులకు 24 గంటల్లోనే నగదు జమ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్న మంత్రి

గత ప్రభుత్వం రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టిందని ఆరోపణ

జనవరి నుంచి కార్డుదారులకు రూ.18కే కిలో గోధుమపిండి పంపిణీ

రైతులకు ఉచితంగా 50 వేల టార్పాలిన్‌లు అందజేత

ఈ-క్రాప్ నమోదు చేసినా ధాన్యం కొంటామని రైతులకు భరోసా



కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతోనే రైతులకు నిజమైన న్యాయం మిగతా 2లో

## బీజేపీనే కింగ్: కిషన్‌రెడ్డి



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ కింగ్ మేకర్‌గా మిగలబోదని, కింగ్ గానే విజయం సాధిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.
- గత లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరి కాకుండా ఈ ఉప ఎన్నికలో త్రిముఖ పోటీ జరగనున్నందున, బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డి గెలుస్తారనే నమ్మకం తమకుందన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ కింగ్ మేకర్‌గా మిగలబోదని, కింగ్ గానే విజయం సాధిస్తుందని మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఫలితంతో కాంగ్రెస్

# మైండ్ బ్లాంక్ కావాలి

### ఇది సర్కారా? రౌడీ దర్బారా..? : కేటీఆర్

### ఇది నిజంగా గర్వించదగిన రోజు..

### వికాసానికి, విధ్వంసానికి మధ్య పోటీ: కేటీఆర్

రోడ్‌షోలో ప్రసంగిస్తున్న కేటీఆర్. చిత్రంలో సబితారెడ్డి, అభ్యర్థి మాగంటి సునీత, విష్ణువర్ధన్ రెడ్డి

సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్.. విద్యార్థుల భవిష్యత్ అంధకారానికి కుట్ర

ఫీజు బకాయిలు అడిగితే బెదిరింపులా?

ఉద్యోగులు, విద్యార్థులను బెదిరించి ఏం సాధిస్తావని సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీత


సోమాజిగూడ రోడ్‌షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

పేదరికం కారణంగా ఏ విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదనే మహోన్నత లక్ష్యంతో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుంగలో తొక్కారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు విమర్శించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిలిపివేసి లక్షలాది విద్యార్థులకు ఉన్నత విద్య పొందే హక్కు దూరం చేస్తున్నారని మండిపడ్డారు.

విద్యార్థుల భవిష్యత్ అంధకారం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు.

పేదరికం కారణంగా ఏ విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదనే మహోన్నత లక్ష్యంతో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ మిగతా 2లో



కేసీఆర్, కేటీఆర్‌ల రెండు ఉద్యోగాలు ఊడగొడితే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని ఎన్నికలకు ముందు రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ నెరవేర్చనందున ఇప్పుడు నిరుద్యోగులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు'అని కేటీఆర్ తెలిపారు.

## ఎకరానికి 25 క్వింటాళ్ల మక్కల కొనుగోళ్లు



- సేకరణ పరిమితి పెంచాలి.. మార్క్‌ఫెడ్‌కు తుమ్మల ఆదేశం
- ఎకరానికి 25 క్వింటాళ్ల చొప్పున మక్కలు సేకరించాలని మార్క్‌ఫెడ్ అధికారులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.
- ఇప్పటివరకు ఎకరానికి 18.5 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తుండగా.. వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు మక్కల సేకరణ పరిమితిని పెంచినట్లు ఆయన తెలిపారు మిగతా 2లో

# కిరణ్ సతీమణి మరణంపై బొజ్జల బృందమ్మ సంతాపం వ్యక్తం

శ్రీకాళహస్తి, నవంబర్ 5, గాయత్రి వార్తలు :
రిపోర్టర్ : రంజిత్



మల్లవరం గ్రామపంచాయతీ సుబ్బయగుంట గ్రామానికి చెందిన ఐటీడీపీ సోషల్ మీడియా యాక్టివ్ కార్యకర్త కిరణ్ సతీమణి మృతిచెందిన విషయం తెలుసుకున్న బొజ్జల బృందమ్మ సుబ్బయగుంట గ్రామానికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడ రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంలో బృందమ్మ గారు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, దేవుడు వారికి ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు

# ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయనిధి బాధితుల మనసులు గెలుచుకున్న బొజ్జల బృందమ్మ

- పేదవారి ఇంటి ముంగిటకే సీఎం సహాయనిధి
- 4.61 లక్షల ఆర్థిక సహాయం పంపిణీ

శ్రీకాళహస్తి, నవంబర్ 5 (గాయత్రి వార్తలు):
రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి పట్టణంలో బాధితుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేసిన బొజ్జల బృందమ్మ పేదవారి మనసులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ ు పట్టణంలో కొంతమంది ఆరోగ్యం క్షీణించి చికిత్సకు ఇబ్బందులు పడుతుండగా, వారికి సహాయం చేయాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కోరడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సహాయనిధి విడుదల చేయగా, ఆ నిధిని బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి అందజేయడం ద్వారా ప్రభుత్వ సేవాభావం ప్రతిఫలించిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 4,61,534/- ఆర్థిక సహాయం అందించబడింది. అందులో బి.మల్లేశ్వరి 27,941/-,ఏ.పరమేశ్వరి - 25,000/-,ఎస్.నరేష్ - 4,928/-,ఏ.రాంప్రసాద్ 1,76,499/-,ఎల్.గోపాల్ 20,524/-,బి.బుజ్జమ్మ 90,728/-,పి.నీరజ 35,914/- రూపాయలు అందజేయడం జరిగింది.

బృందమ్మ మాట్లాడుతూ "మా ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు 241 మంది బాధితులకు ?2.62 కోట్ల సహాయం అందించాం. ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా పేదవారి సంక్షేమానికి, మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అందువల్లే ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్, మూడో వార్డు నాయకులు గోవిందు, శివ, బ్యాంకు కరీం, షఫీ, వెంకటేష్ చౌదరి, అస్మత్, రామచంద్రయ్య, జహీర్ అహ్మద్, దారా పాండు, కేవీ ప్రతాప్, నాగరాజు, నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించిన ఆరోగ్య అధికారులు

రేణిగుంట, నవంబర్ 5, గాయత్రి వార్తలు:



రేణిగుంట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు, మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటయ్య, వార్డు సభ్యుడు ఎం.జి. రాజేష్ రెడ్డి కలిసి శ్రీకాళహస్తి రోడ్డులో దోమల లార్వా వృద్ధిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. త్రాగునీటిని మరగ కాచి త్రాగడం, చల్లని ఆహార పానీయాలు నివారించడం, ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" ఆచరించడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి దోమల వ్యాధులను నివారించవచ్చని సూచించారు. విప్పమాను పట్టెడ గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం విజయ, ఎమ్ఎల్హెచ్పీ యమున, ఆశా మోహిని తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తిలో పురమిత్ర యాప్ పై మున్సిపల్ సిబ్బంది సర్వే

శ్రీకాళహస్తి, నవంబర్ 5, గాయత్రి వార్తలు :
రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ భావానీ ప్రసాద్ ఆదేశాల మేరకు పివి రోడ్ సచివాలయ పరిధిలో బుధవారం మున్సిపల్ సిబ్బంది పురమిత్ర యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని భవనాలు, ఖాళీ ప్రదేశాలు, పన్ను వివరాలను సేకరిస్తూ పురమిత్ర యాప్ డౌన్‌లోడ్ చేయడం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ కార్యదర్శి శ్రీహరి, పారిశుద్ధ్య కార్యదర్శి మహేష్, మహిళా సంరక్షణ కార్యదర్శి సుహాన, వసతుల కల్పన కార్యదర్శి కంప హరి, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ఘనంగా నిర్వహించిన మహా కుంభమేళ

- 144 వ సంవత్సరానికి ఒక్కసారి వచ్చే మహాకుంభమేళా

గాయత్రి వార్తలు :
శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు పరమహంస పరివ్రాజక బాలయోగి రాములు మహారాజు ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ఘనంగా నిర్వహించిన 144 వ సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా కార్యక్రమంలో భాగంగా ప్రయాగ్ రాజ్, త్రివేణి సంగమం వద్ద, సెక్టార్ నెంబర్ 5 రోడ్ నెంబర్ 15 వద్ద శ్రీ కేదారేశ్వర ఆశ్రమం తరపున కుంభమేళాలో మహా పుణ్య స్నానాలకు విచ్చేసే వివిధ రాష్ట్రాలు, వివిధ దేశాల నుంచి లక్షలాదిమంది భక్తులకు శ్రీ కేదారేశ్వర ఆశ్రమం తరపున ఉచిత



అల్పాహార సేవ ( ఇడ్లీ సాంబార్ చట్నీ ) జనవరి 6 నుండి ఫిబ్రవరి 14 వరకు 41 రోజుల పాటు ఉచితంగా అందజేయడం జరిగింది. అద్భుతమైన ఈ సేవలకు గాను వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ వారు లండన్ కేంద్రంగా శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక బాలయోగి శ్రీరాములు మహారాజు కి గోల్డ్ మెడల్ మరియు అవార్డును ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, తెలంగాణ కోఆర్డినేటర్ శ్రీ వాల్గొట్ రాజు కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ కేదారేశ్వర ఆశ్రమంలో అందజేశారని శ్రీ కేదారేశ్వర ఆశ్రమ కమిటీ సభ్యులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వేలాదిగా లక్షలాదిగా తరలివచ్చిన సమస్త మానవాళికి ఉచిత అల్పాహార సేవ అందించడం ఎంతో గొప్ప విషయమని, ఎంతో సేవా దృక్పథంతో, ప్రేమ పూర్వకంగా ఎంతో రుచికరమైనటువంటి అల్పాహారాన్ని సమస్త భక్తుల సహాయ సహకారాలతో అందించి ఇంత గొప్ప ఆశ్రమాన్ని నిర్మించి అనేకమైన ఆధ్యాత్మిక సామాజిక సేవలు చేస్తున్న రాములు మహారాజు కి వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ రాముల మహారాజు కి వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ అవార్డు గోల్డ్ మెడల్ అందజేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని , ఇంత గొప్ప ఆధ్యాత్మిక, సామాజిక సేవలు నిస్వార్థంగా నిర్వహిస్తున్న రాములు మహా రాజు కి ఈ అవార్డులు అందజేయడం మా యొక్క పూర్వజన్మ సుకృతమని ఈ సందర్భంగా బింగి నరేందర్ గౌడ్, వాల్గొట్ రాజు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# ఫైర్ సిబ్బంది రాజా పనితీరుతో సురక్షితంగా దీపారాధన కార్యక్రమం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున నుంచే భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్తీక పౌర్ణమి నాడు దీపారాధన చేస్తే సంవత్సరం మొత్తం కుటుంబానికి శుభఫలితాలు కలుగుతాయనే నమ్మకంతో మహిళలు దంపతులతో కలిసి దీపాలు వెలిగించి మ్రొక్కులు మొక్కారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని పలు ఆలయాల్లో అపశృతి సంఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో, శ్రీకాళహస్తి దేవస్థాన అధికారులు భక్తుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా దీపారాధన ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఫైర్ సిబ్బంది సాయంతో ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఫైర్ సేఫ్టీ బాధ్యతలను రాజాకు అప్పగించగా, ఆయన ఉదయం నుంచే భక్తులతో కలసి జాగ్రత్తలు సూచిస్తూ, భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేశారు. రాజా చురుకైన విధానంతో ప్రమాదాలు లేకుండా కార్యక్రమం సాఫీగా సాగి, ఆయన సేవాభావం భక్తుల ప్రశంసలు పొందింది.

# జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం నవీన్ యాదవ్‌కే ఓటు వేయాలి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గాయత్రి వార్తలు :
హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ ఎల్.ఎన్.నగర్‌లో బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దళిత నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఇది దొరల సర్కారు కాదు, ప్రజల సంక్షేమానికి అంకితమైన ప్రజా ప్రభుత్వం" అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి వర్గం, ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలు పొందుతున్నాయని తెలిపారు. మూడు సార్లు బీజేపీని, రెండు సార్లు బీఆర్ఎస్‌ను గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలు, ఒక్కసారి ఆలోచించాలన్నారు. "పది ఏళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, మున్సిపల్ శాఖామంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. స్లమ్ ప్రాంతాల పరిస్థితి ఎంత దారుణంగా మారిందో ప్రజలే సాక్ష్యం అన్నారు. ఇప్పుడా పార్టీ తిరిగి వస్తే ఏమి



చేస్తుంది? అని మీరే ప్రశ్నించాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ కలిసి కాంగ్రెస్‌ను అడ్డుకోవడానికి కుట్రలు పన్ని చూస్తున్నాయని, ఎన్నికలో వారికి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్పాలని అన కోరారు. అభివృద్ధి కి కేరాఫ్ "జూబ్లీహిల్స్:జూబ్లీహిల్స్ లో ఇప్పటివరకు దాదాపు రూ. 400 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టాం. పేదలస్వప్నం 'ఇందిరమ్మ ఇల్లు' పథకాన్ని వేగవంతం చేసాం. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గృహనిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ నియోజకవర్గానికి అధికంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారని" గుర్తుచేశారు.

# పది సంవత్సరాల కృషి మూలంగానే పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు..

- అతి త్వరలో శాశ్వత ప్రాతిపాదికన పాలిటెక్నిక్ కళాశాల భవనం

గాయత్రి వార్తలు :
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పటాన్చెరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, దిశా నిర్దేశం చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరులో విద్యార్థులకు, నిరుద్యోగులకు మెరుగైన ఉపాధి అవకాశాల కోసం పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని గత 12 సంవత్సరాలుగా కృషి చేయడం మూలంగానే నేడు కళాశాల ఏర్పాటు అయ్యిందని తెలిపారు. నూతనంగా ఏర్పాటైన కళాశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్ తో పాటు సరిపడా సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. కళాశాలకు శాశ్వత ప్రతిపాదికన భవనం ఏర్పాటు



చేసేందుకు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం పరిధిలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించబోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇంజనీరింగ్ కళాశాల సైతం ఏర్పాటు చేసేలా భవనాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు..

శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు..

గాయత్రి వార్తలు :
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని పలు ఆలయాలు, భక్తులతో కిటకిటలాడింది, శివ నామస్మరణతో మార్మోగాయి, బుధవారం రోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాదన ప్రత్యేక పూజలు బ్రహ్మసూత్ర శివాలయంలో పూజలు నిర్వహించారు, భక్తులు దీపాదన చేసి మొక్కులు మొక్కుకున్నారు, కార్తీక పౌర్ణమి రోజు కావడంతో భక్తులతో బ్రహ్మసూత్ర శివాలయం కిటికీలాడింది



# తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానా 40 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు

- ఈ రోజున హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామం లో తుపాన్ ప్రభావం తో నష్టపోయిన వరి పంట ను పరిశీలించడం జరిగింది.
- పంట నష్ట సర్వేను వేగవంతం చేయాలి మరియు నష్టపరిహారం ఎ కరానికి 40 వేలు చెల్లించాలని కోరుతూ రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..
- పంట నష్టం సర్వేను వేగవంతం చేయాలి..
- పంట నష్ట సర్వేను రోజులు గడిపితే వరి పంట నీటి లో మరింత చెడిపోతుంది
- పంట నష్ట పరిహారం రైతులకు అందించి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలపెట్టుకోవాలి..
- తుపాన్ ప్రభావం తో నష్టపోయిన పంటకు ఎకరానికి 40 వేలు చెల్లించాలి
- బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి

**గాయత్రి వార్తలు :**
మొథ తుపాన్ ప్రభావం తో గత వారం రోజుల క్రితం భారీ వర్షం కురిసి హుస్నాబాద్ ప్రాంతం లో చేతికి వచ్చిన పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి మరో పక్క వరి పంట కోత కోసిన అమ్ముకుందాం అని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల దగ్గర వెళ్ళితే కొనుగోలు కేంద్రా ల్లో అరపోసుకున్న దాన్య అంత అకాల వర్షం తో తడిసి ముద్దలు అయినాది దీనితో రైతులు పెట్టిన బడులుతో ఆర్థికంగా నష్టపోయినా రు రైతులను ఆదుకుంటాం అని ప్రభుత్వం ప్రకటించినాది నష్టపోయిన పంట ను సర్వే నిర్వహించి పరిహారం చెల్లిస్తాము చెప్పినారు దీనితో పంట నష్ట పోయిన రైతులు అంత ఎంతో ఆశతో ఏదిరి చూస్తున్నారు కానీ ఇప్పటి వరకు పంట నష్ట సర్వే ను పూర్తి చేయ లేదు ఇప్పటి కే వరి మరియు పత్తి అంత నీళ్ల లో మునిగి పోయినాది పంట నష్ట సర్వే వేగవంతం లేకపోవడం తో నష్ట పోయిన పంటను అధికారులు చూపించాలిని రైతులు వరి పంటను కోతకోయలేక పోతున్నారు దీనితో వరి అంత నీళ్ల లోనే ఉండి మురిగి పోయే పరిస్థితి కీ వచ్చింది అందు కోసమే ప్రభుత్వం వెంటనే పంట సర్వే వేగవంతం నిర్వహించి ఎకరానికి 40 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వన్ని కోరుతుంది







## చెన్నారావుపేటలో ఘనంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం

**గాయత్రి వార్తలు :**
నమస్తే ఇందూర్ నర్సంపేట ఆర్ సి ఇన్చార్జి రిపోర్టర్: కూస సుదర్శన్



చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా, (పాత్రికేయులు) కూస సుదర్శన్ సరిత దంపతులు, దీపాల కాంతుల శివనామస్మరణతో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఏడాది కార్తిక పౌర్ణమి నవంబర్ 5వ తేదీ చాలా విచిష్టమైన రోజు కాబట్టి ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆచారాలు పాటించి,365 వోత్తులతో దీపారాధన చేస్తే మంచిదని అన్నారు. ఆ బోళశంకరుడైన ఆ పరమ శివపార్వతుల ఆశీస్సులు ప్రజలందరికీ సకల సౌభాగ్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో కార్తీకమాసం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

**గాయత్రి వార్తలు :**
హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సరస్వతీ మాత పూజతో మొదలై గీత యజ్ఞం తో పూర్తి అయినది ఈ యజ్ఞం లో ప్రధానాచార్యులు పాలరాం శ్రీలత దంపతులు , పోషకులు మెట్టపల్లి కరుణాకర్ దంపతులు చే జరుపడం జరిగినది ఈ కార్యక్రమానికి సిద్దిపేట్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్ పాఠశాల అధ్యక్షులు గౌరిశెట్టి ప్రకాష్ వారి సతీమణి కార్యదర్శి బబ్బుల రవీందర్ వారి సతీమణి ప్రబంధకారిణీ సభ్యులు మాడిశెట్టి హేమలత ఆచార్యులు మాతాజీలు, పోషకులు హితైషులు మాతలు విద్యార్థిని విద్యార్థులు పాల్గోని విజయవంతం చేసారని తెలుపుటకు సంతోషితున్నాము



## మొక్కజొన్న పంట ఎకరాకు 25 క్వింటాళ్లు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**గాయత్రి వార్తలు :**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని రైతులు తమ పంటని తేమ లేకుండా ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు సెంటర్లో విక్రయించినట్లయితే ప్రభుత్వం చివరి గింజ వరకు కొంటుందని అదేవిధంగా మొక్కజొన్న పంట ఎకరాకి 25 క్వింటల్లా చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సోదరులు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు బుధవారం మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అంతడుపుల పుష్పలతతో కలిసి ఐకెపి ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ధాన్యం కొనుగోలు జరిపినప్పుడు తూకాలు లో కోతలు లేకుండా చూడడమే కాకుండా రైతుల ఖాతల్లోకి డబ్బులు సకాలంలో చేరవేస్తుందని అదేవిధంగా మొక్కజొన్న కొనుగోలు విషయంలో గత ప్రభుత్వం ఎకరాకి 18 క్వింటాళ్లు కొనుగోలు చేస్తే మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేస్తుందని తెలియజేశారు

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి



**గాయత్రి వార్తలు :**
జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన ధర్మారం మండల వాస్తవ్యులు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈ. రాజు పాపయ్య ఉమ్మడి వెలగటూర్ మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్న కుమారస్వామి గొల్లపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముల్కల శ్రీనివాస్ ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన ధర్మకర్త బాల పోచయ్య మాజీ ధర్మకర్త పురుషోత్తం కదారి ధర్మరాజు ఇస్రాజ్ పల్లి సర్పంచ్ చిర్ర గంగయ్య ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బొల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో ముందు ఉందని అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

## సామాజిక సేవలో ప్రతిభ చాటిన అంబాల ప్రభాకర్ కు గౌరవ డాక్టరేట్

- నిత్య జనగణమన రూపకర్త పింగళి ప్రశాంత్ రెడ్డి అభినందనలు

**గాయత్రి వార్తలు :**



జమ్మికుంట మండలం అంబాల ప్రభాకర్ (ప్రభు) కు తమిళనాడు రాష్ట్రం హొసూర్ నగరంలోని ఏసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ అందజేయడం అభినందనీయం అని నిత్య జనగణమన రూపకర్త, ఖాజిపేట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పింగళి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రభు కు శాలువాతో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభు తన సొంత లాభం కంటే సమాజానికి ఉపయోగపడే పనులను ఎంచుకొని నిస్వార్థంగా సేవలందిస్తున్నారు. అవసరంలో ఉన్నవారికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటారు.

## చంద్రాపూర్ గ్రామ రహదారి దయనీయ స్థితి హెవీ వాహనాల రాకపోకతో ప్రజలకు ఇబ్బందులు

**గాయత్రి వార్తలు :**




సదాశివపేట మండలం: పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిసర ప్రాంతం, చంద్రాపూర్ గ్రామం వైపు వెళ్లే రహదారి ప్రస్తుతం దారుణ స్థితిలో ఉంది. ఈ రహదారిని ప్రతిరోజూ వందల సంఖ్యలో హెవీ వాహనాలు, లారీలు, ట్రక్కులు ఉపయోగిస్తున్నారు. పెన్నార్ కంపెనీ నుండి స్టీల్ మరియు మెటల్ స్ట్రక్చర్స్ తరలించే ట్రక్కులు తరచుగా ఈ మార్గంలో సంచరిస్తున్నాయి. రహదారి ఇప్పటికే దెబ్బతిన్న కారణంగా ఈ భారీ వాహనాల రాకపోకతో గుంతలు మరింత లోతుగా మారాయి. వర్షకాలంలో బురద, నీటి నిల్వల వల్ల ప్రజలు మరియు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజూ పెద్ద లారీలు వెళ్లడం వల్ల రోడ్ పూర్తిగా పాడైపోయింది. బైక్ మీద వెళ్లడం కూడా చాలా ప్రమాదకరం.
ప్రజలు సంబంధిత శాఖలను అభ్యర్థిస్తూ, చంద్రాపూర్ రోడ్‌ను పునరుద్ధరించి సీసీ రోడ్ లేదా బ్లాక్‌టాప్ రోడ్‌గా అభివృద్ధి చేయాలని, అలాగే హెవీ వాహనాల క్రమపద్ధతిలో రాకపోకకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కార్తీక పౌర్ణమికి ప్రగతి నగర్ శివాలయంలో భక్తుల రద్దీ:

**గాయత్రి వార్తలు :**
కొత్తగూడెం సంస్కృతికం:: కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రగతినగర్ శివాలయంలో బుధవారం కొత్తగూడెం స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం 3 టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఏ.ఎస్.ఐ. బి.వి.ఆర్.రఘు ,పిసి భూక్యా జయాత్ర%శీ%, మద్దినేని వెంకటేశ్వర్లు,చౌరంగి శ్రీనివాస్, జడల కోటేశ్వరరావు లకు ఆలయ పూజారి కొండవీటి దత్తాత్రేయ శర్మ ఆశీర్వచనములు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కు లు తీర్చుకున్నారు



## జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు తథ్యం

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**గాయత్రి వార్తలు :**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని,చేసిన పనులు చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పతనం ఖాయమని జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులే భారీ మెజార్టీతో ఘనవిజయం సాధిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని,ప్రజలంతా ఇప్పుడు అసలైన మార్పు కోసం ఎదురు చూస్తున్నారని,బిఆర్ఎస్ పార్టీ విజయ డంకా జూబ్లీహిల్స్ నుంచే మొదలవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవి లాలు నాయక్, యూసుఫ్ గూడె ఇంచార్జ్ యూసుఫ్,ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా మరియు యువజన నాయకులుబి గిన్నారపు రాజేష్,కొంటూ రవికాంత్,గుడిబండ్ల శ్యామ్,వార రమేష్,భుఖ్య సురేష్, ఇంతియాజ్,షేక్ చాంద్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**గాయత్రి వార్తలు :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు , పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, షేక్ పేట్ డివిజన్ లోని టోలిచౌక్ , సూర్య నగర్ లో ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థినికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలవాలని ప్రజలను అభ్యర్థించారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికత తో తెలంగాణ అభివృద్ధి సాధించిందని గుర్తుచేస్తూ, ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని చెప్పారు.
ఆయన మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తుంచారని మరియు ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహం ఉన్నారని అందుకే బీఆర్ఎస్ ను ఉపఎన్నికలో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.
అధికారం కాంగ్రెస్ ప్రభుత్వం నుండి డివిజన్ కు ముగ్గురు మంత్రులు ఇంచార్జీ, ప్రజల దగ్గరకు వెల్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు వారి దగ్గర సమాధానం లేదు ఏ ఒక్క విషయంలో కూడా సమాధానం చెప్పే పరిస్థితి లేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు




కాంగ్రెస్ మంత్రులు ప్రచారాని కి కూడా వెల్లడం లేదు, వారికీ ఇంక ఒకే ఒక ఆప్షన్ ఉంది, ఓటర్లను ఏదో రకంగా ఆర్థికంగా మభ్యపెట్టి ఓట్లు వేయించుకునే పరిస్థితిలో ఉన్నారని ఆరోపించారు.
కాంగ్రెస్ నాయకులకు ఓడిపోతామని తెలిసిపోయింది, వాళ్ళ సీనియర్ నాయకులు తులం బంగారం మీద హనుమంత రావు మాట్లాడుతూ బంగారం ధరలు పెరిగాయి తులం బంగారం ఇవ్వమని అన్నారు, అదేవిధంగా బాధ్యత గల మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఇదే విధంగా మాట్లాడారని గుర్తు చేశారు